Andhra Jyothy DL 03/10/17.

# ప్రమాదాల రహితంగా మెట్రో స్టేషన్లు

- మియాపూర్-అమీర్‌పేట కారిడార్‌లో వేగంగా పనులు
- ప్రతిస్టేషన్ ప్రయాణికులకు సౌకర్యంగా ఉండాలి: ఎండీ

ఆంధ్రజ్యోతి,హైదరాబాద్‌సిటీ: ముంబయి సబర్బన్ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటను దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ మెట్రో రైల్ స్టేషన్‌లలో మెరుగైన మౌలిక వసతులను కల్పించేందుకు అధికారులు చర్యలుచేపట్టారు. నవంబర్‌లో ప్రారంభం కానున్న కారిడార్-1 (మియాపూర్-అమీర్‌పేట-13 కి.మీ) మార్గంలో సోమవారం హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. పట్టణ పునఃనిర్మాణం పథకంలో భాగంగా మెట్రో కారిడార్లలో చేపడుతున్న పనుల్లో పలు మార్పులుచేయాలని, భవిష్యత్తులో ఎంతటి రద్దీనైనా తట్టుకునేలా మెట్రోస్టేషన్‌లను నిర్మించాలని నిర్ణయించారు.



అమీర్‌పేట-మియాపూర్ కారిడార్‌లో మెట్రో పనులను పరిశీలించి, సూచనలు చేస్తున్న ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

## మెట్రో ఎండీ చేసిన సూచనలు

● అమీర్‌పేట ఇంటర్ చేంజ్ స్టేషన్ కుడి వైపున ఉన్న సారథిస్టూడియో నుంచి టింబర్ డిపో వరకు 15 అడుగుల మేర అదనంగా స్థలాన్ని సేకరించి ప్రయాణికులు సాఫీగా వెళ్లేందుకు మార్గాలన్నీ అందుబాటులోకి తీసుకురావాలి. ఇక్కడ ఉన్న ఓపెన్ నాలాపై స్లాబ్ వేయాలి. మైత్రీవనం-ఎవర్స్ కార్ మధ్య ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించి ప్రయాణికులు నడిచివెళ్లేలా తీర్చిదిద్దాలి.

● సంజీవరెడ్డినగర్ మెట్రో స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన టైయిల్స్ డిజైన్ ప్యాటన్ బాగుందని, ఇక్కడిఫుట్‌పాత్‌ల ఎత్తును పెం చాలని, చెట్లు నాటేందుకు వీలుగా ఉండాలి.

● ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ వద్ద ర్యాంప్‌లను సౌకర్యంతంగా ఏర్పాటు చేయాలి. ఇక్కడ కుడి వైపున ఓపెన్ నాలాను మూసివేస్తూ స్లాబును నిర్మించాలి. వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా ఏర్పాట్లు చేయాలి.

● మూసాపేట మెట్రో స్టేషన్ ఎడమ వైపు ఉన్న ఓపెన్ నాలాను మూసి వేడయంతో పాటు ఆ ప్రాంతాన్ని సుందరీకరించాలి. అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి.

● బాలానగర్ స్టేషన్ కుడి వైపు ఉన్న ఆక్రమణలను తొలగించి సర్వీసురోడ్డను మరింత వెడల్పు చేయాలి.

● కూకట్‌పల్లి స్టేషన్ వద్ద సర్వీసు రోడ్డును వేగంగా పూర్తి చేయాలి. అడ్డంగా ఉన్న ప్రహరీని తొలగించడంతోపాటు అదనంగా 40చదరపు గజాల స్థలాన్ని పక్కనే ఉన్న టింబర్ డిపో నుంచి సేకరించాలి.

●కేపీహెచ్‌బీ స్టేషన్‌వద్ద ఇరువైపులా ఫుట్‌పాత్ పనులను, సర్వీసు రోడ్లను వేగంగా పూర్తిచేయాలి. ఇక్కడున్న

ఆక్ర వం

ణలను వెంటనే తొలగించి, అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను సైతం మరో చోటుకు తరలించాలి. కేపీహెచ్‌బీ కమాన్ వైపు ప్రయాణికులు సాఫీగా వెళ్లి పోయేలా ఏర్పాట్లు చేయాలి.

● జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ వద్ద ఇరువైపులా ఆక్రమణలను, అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించడంతో పాటు సర్వీసురోడ్ల నిర్మాణాన్ని త్వరగాపూర్తి చేయాలి. వాటర్ బోర్డు సమన్వయంతో ఈ స్టేషన్ వద్ద యుటిలిటీ చాంబర్స్ గదులను నిర్మించాలి. వీటి మార్పులకయ్యే ఖర్చును హెచ్ఎంఆర్ భరిస్తుంది.

●మియాపూర్ మెట్రోస్టేషన్ వద్ద ఇరువైపులా సుమారు 5లక్షల చదరపు అడుగుల స్థలంలో పబ్లిక్ స్థలాన్ని అందుబాటులోకి తేవాలి. ఇక్కడ ప్రయాణికులకు అనుకూలంగా ఉండే సౌకర్యాలను, మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలి. ప్రయాణికులు నడిచే ప్రాంతంలోకి ద్విచక్ర వాహనాలు రాకుండా బొల్లార్స్‌ను ఏర్పాటు చేయాలి.